# ఉపలక్షిత

"కొర్లపాటి"

పిగు చీకటి. చిరుకూ చీదగంగా వుంది. ఎందువల్లనో వీధి ఎలక్ట్రిక్ స్తంభాలు కూడా నిద్రపోతున్నయ్. ఆ వీధి వీధంతా నిర్మానుష్యంగా వుంది. దారి పొడుగునా కాలికి తగిలే కప్పలూ, చెవులు చిల్లులుపడచే కీచురాళ్ళ రొదా!

నడుస్తున్నవాడల్లా నారాయణ ఇల్లు రాగానే నడిరోడ్డుమీద ఆగిపోయేడు రామారావు. ఆగుతూనే 'నారాయణా!' అని పిలిచాడు. జవాబు రాలేదు. ఉన్నాడా లేడా అన్న ఉత్సుకత కొద్దీ మెట్లెకేసి వెళ్ళేడు. మళ్ళీ పిలిచేడు. వీధితలుపు తీసేవుంది. లోపల దేదీప్యమానంగా ఎలక్ట్రిక్ బల్బు వెలుగునిస్తోనే వుంది. పిలుపుకి మాత్రం జవాబులేదు.

'ఇంతా వస్తే ఈ చిలకా గోరింకల్లాంటి యువకదంపతులు సినీమాకి చెక్కేయ్యలేదు కదా?' అనుకొన్నాడు రామారావు. అయినా ఆశ పోలేదు. చిన్ననాటి స్నేహితుడు. 'తీరా ఈవూరు వచ్చి అతన్ని కలిసికోకండానే తను వెళ్ళిపోవాల్సి వస్తుందా ఏమిటి?' అని కలవరపడ్డాడు.

రామారావూ నారాయణా గాఢమిత్రులు. పరస్పరం, ప్రాణంలో ప్రాణాలే! ఒక కంచాన తిని, ఒక మంచాన పడుకొని ఉండక పోవచ్చు గాని ఒక పుస్తకంలో చదివి ఒక పరీక్షలో ప్యాసవుతూ వచ్చిన ఆ బాల్య స్నేహితులూ! ఎటొచ్చీ ఈనాడు ఉద్యోగ వశాత్తూ రాజమండ్రిలో రామారావు మకాం. కాకినాడలో నారాయణ కాపురం. రామారావుకు కాకినాడ అత్తగారి వూరు అందుకని అక్కడికి తరచూ పోతూండటం మిత్రులు కలిసికొనడమూ ఒక కార్యక్రమం. అలాంటిది ఈసారి నారాయణ ఉండడన్న భావం రామారావుని ఊసూరుమనిపించింది. రామారావు ఊళ్ళోకి వచ్చినట్టు తెలిస్తే నారాయణే వచ్చి కలుసుకునే రకం. అతనికి లేనంటే అంత అభిప్రాయం. 'మనం దూరం అయిపోయేం. వెధవ ఉద్యోగాలు ఎక్కడికీ కదలనివ్వరేమో' అంటూ ప్రతిసారి నారాయణ మధనపడటం, 'మనుషులు దూరమైతే మనసులు మరింత సామీప్యాన్ని అందుకొంటాయి' అని తెలివిగా రామారావు అనడమూ వారిమధ్య పరిపాటి.

ఇంటిదగ్గర మేనత్త, 'ఇప్పుడేమిటి వర్షాన. రేప్రొద్దుట కలిసికోవచ్చులే' అంటున్నా వినిపించుకోకండా వచ్చేడు రామారావు. వస్తే ఇదీ సన్నివేశం. 'ఏ సినీమాకో వెళితే పోనీ రేపు కలిసికోవచ్చు. గ్రామాంతరం వెళ్ళిపోలేదు కదా!' అన్న ఆందోళన కలిగి మళ్ళీ పిలిచాడు రామారావు.

'ఎవరికోసమండీ?'

సన్నగా కీస్వరం కంఠంలా వినిపించింది. ఆ వీణానిక్వణనం నారాయణ ఇంట్లోంచి కాదని తెలుస్తోనే వుంది. రామారావు తల ప్రక్కకి త్రిప్పాడు. పక్కవాటాలో వీధి కిటికీ దగ్గర నిలువుటద్దం ముందు నిలబడి వాలుజడ వయ్యారంగా అల్లుకుంటూ అందులో మల్లెపువ్వులదండ అలంకరించుకోడానికి ఆయత్తపడుతున్న ఒక నాజూకు నవలామణి కనిపించింది రామారావుకి. క్రీనీడలలో వున్న తానామెకు బహుశా గోచరం కానసీ ఆమె తనకు స్పష్టంగా సాక్షాత్కారం ఇస్తున్నదనీ రామారావు గ్రహించాడు.

రాత్రిపూట వీధంతా నిర్మానుష్యంగా వుండగా, కనీసం వీధిలో దీపాల వెలుగైనా లేని సమయంలో తాను చీకట్లో నిలబడి, వీధి కిటికీలో విలాసంగా అలంకారం చేసికొంటున్న అతివతో ప్రసంగించడం అంత మంచిపని కాదన్న పరిజ్ఞానం ఉండి కూడా మిత్రుని సమాచారం తెలిసికోకండా తిరోగమించడానికి మనస్కరించక అవిడ ప్రశ్న వినబడగానే రామారావు "నారాయణగారికోసమండీ" అన్నాడు.

"ఆయన ఎక్కడికో వెళ్ళారండి."

అలంకారం చేసికొంటూనే ఆవిడా జవాబిచ్చింది.

"ఊళ్ళో లేరాండి?" అన్నాడు రామారావు.

"ఏమోనండి."

"ఆయన భార్యకూడా లేదాండి?"

ప్రాణమిత్రుని దర్శనభాగ్యం అసంభవమేనవుతుందా అన్న ఆవుర్దాకొద్దీ ప్రశ్నలు వేయసాగేడు రామారావు.

"ఆవిడా ఉండదండి ఇంట్లో."

"ఇద్దరూ కలిసి ఎక్కడికైనా వెళ్ళారాండి?"

"ఆయన ఎక్కడికో వెళతారు. ఆవిడ అలా వెళ్ళింది. జగన్నాథం దగ్గరికి వెళ్ళింది."

ఆవిడ జవాబిచ్చి అక్కడే నిలబడింది.

ఆ మాటకు రామారావు గుండె అదిరిపడింది. నిండుగా గుండెలో నిలువునా ఓ గునపాన్ని ఒదిలేసినంత పనయిందతనికి.

"జగన్నాథం దగ్గరికి వెళ్ళింది!"

భయోత్పాతంగా ఆవిడన్న ఆఖరిమాట పునశ్చరణచేస్తూ రామారావు మెట్లుదిగి వీధిని పడ్డాడేగాని రామారావు సరసరాలా వణుకోపుట్టింది. గుండె దడ హెచ్చింది.

"ఏమిటా మాటకి అర్థం?"


రామారావు హృదయంలో నిశ్వా రాజడం మొదలయింది. ఇంటి మొహం పట్టి నడుస్తున్నాడేగాని అతని మనసులో అదేమాట విష్ణుచక్రంలా గిర్రున తిరుగుతూ అగ్నిజ్వాలలు కురుస్తోంది.

"జగన్నాథం దగ్గరికి వెళ్ళింది! ఏమిటా మాటకి అర్థం? ఎందుకావిడ అలాగంది?"

అంతర్మథనం రామారావుకి అధికమవుతూ వుంది.

"నారాయణ భార్య జగన్నాథం దగ్గరికి ఎందుకు వెళుతుంది? అతనేం బంధువా? స్నేహితుడా? కనీసం పరిచితుడైనా కాడే! పేరుకి ఉత్తరంవైపు వాటాలో జగన్నాథం ఉంటున్నమాట నా స్తవం. ఎన్నడూ జగన్నాథంతో నారాయణకి ప్రమేయం లేదే? పైగా వాడొక పోకిరీ పీనుగనీ, కర్మకాలి వాడు పక్కవాటాలో దాపరించాడని నారాయణ తల బాదుకుంటాడే! అలాంటి జగన్నాథం దగ్గరికి నారాయణ భార్య వెళ్ళిందీ అంటే వేరే ఏమై వుంటుంది?

సాధారణంగా లోకంలో ప్రతి వ్యక్తీ కూడా అవినీతియూలకమైన సందర్భంలో ఫలానావాడి దగ్గరికి ఫలానా ఆవిడ వెళ్ళిందనడం పరిపాటి. అలాగే పక్కవాటాలో ఆవిడ అని వుంటుంది—అంటే నారాయణ భార్య—



"ఆవిడ జగన్నాథం దగ్గరకి వెళ్ళింది" అన్నదామె

ఊపిరి బిగబట్టి ఊహిస్తున్న కొద్దీ రామారావు ఊపిరితిత్తులు ఉక్కిరిబిక్కిరి కాసాగాయి.

"ఛా! నారాయణ భార్య అలాంటిది కాదు" అన్న భావం మధ్య మధ్య తల ఎత్తుతున్నా రామారావుకి వెంటనే "ముఖ పరిచయం ఉన్నంతలో ఒకరి ప్రవర్తన రూఢిగా ఎలా నిర్ధారణ చెయ్యగలం?" అన్న ఈ త్రిపక్షమే బలీయంగా పూర్వపక్షం చేయసాగింది.

ఎలాగో తాతగారిల్లు చేరుకొని మాటా మంతీ లేకుండా మంచం మీద మేను వాల్చాడే గాని అతని మనసులో 'జగన్నాథం దగ్గరకి వెళ్ళింది' అన్న మాటే—ఒక్క మాటే—రామారావుని గుక్క తిరక్కుండా చేసి గుండెల్లో పొగల్ని గుబులుకొలిపి తల్లకిందులు చేసి పారేస్తోంది!

"ఆ మాట అభిమానం కల నారాయణ చెవిని పడితే?"—

"అమ్మ బాబో!"

అనాంతం రామారావు అంతరాత్మ అదే పనిగా కంపించ సాగింది. ఆపాదమస్తకం వణికిపోతూ అనుకోసాగేడు.

ఒక్క మాట! అణ్వస్త్రం కంటె ఎంత దారుణమైనది! పచ్చని సంసారం క్షణంలో భస్మం చేసి పారేస్తుంది. మళ్ళా దిక్కూ దివాణం లేకుండా మంటల్లో పడి బలకా గోరింకలు మాడిపోవల్సిందే! అంత మహా విలయానికీ, మారణ హోమానికి కారణం ఆ ఒక్క మాటే! 'జగన్నాథం దగ్గరికి వెళ్ళింది' అన్న ఒక్క మాటే!

షేక్స్పియర్ జేబురుమాలు జారవిడిస్తే అంత ట్రాజడీ అయింది. దానికి తాతలాంటి ట్రాజడీ ఒక విసనకర్రతో, అలాంటి అల్ప వస్తువుతోనే సృష్టించి, కాస్తలో ముప్పు తప్పి కామెడీ చేశాడు ఆస్కార్ వైల్డ్. ఆ జేబురుమాలూ, విసనకర్రా స్వరూపం అంటూ వున్న సాధనాలే! ఈ మాటకు అలా స్వరూపం వున్నది కాకపోయినా అంత ట్రాజడీకి దారి తీయించగలదు. ఆ మాట నారాయణ చెవిని పడ్డాక ముప్పు తప్పడం మానవసాధ్యం కాదు. కామెడీ అవ్వడం కల్ల. కనక ఈ మాట నారాయణకి చెప్పడంవల్ల ఎంతైనా అనర్థకం వుంది. ఎలాంటి దారుణమైనా జరిగి తీరుతుంది.

అయితే, మరి ఆ పక్క వాటాలో ఆవిడ అంత నిర్లక్ష్యంగా, నిర్భయంగా, సునాయాసంగా చెప్పేసిందే! అడుగుతున్న వ్యక్తి ఎవ్వరన్న ఆరా లేకుండా అనేసిందే అంటే ఆవిడ అలా నారాయణ బతుకు నట్టేట్లో ముంచేస్తుం దన్న మాట. ఎవరు వచ్చి నారాయణతో సంకేలు పెట్టినా పక్క వాటాలో ఉన్నందుకు కా సాజాకు నవలామణి ఇలా విప్రచారం చేస్తుం దన్న మాట!

అందువల్ల నారాయణ బతుకేం కావాలి? అభిమానంతో బతుకుతున్నవాడే! గౌరవం కోసం బతుకుతున్నట్లు భావించేవాడే! మర్యాద లేకపోయాక మనిషి బతికేకంటె చావడం నయం—అనే తత్త్వమే నారాయణది! కొంపదీసి ఆ నోటా ఆ నోటా పాకి ఆ మాట అతని చెవిని పడితే?

ఎలాంటి అఘాయిత్యం తలపెడతాడో! పైకి ఎన్ని ఆదర్శాలు పలికినా, ఉపన్యాసాలు ఊదరగొట్టినా భార్యల దగ్గరక వచ్చేసరికి భర్తలకు పాశవిక ప్రవృత్తే పనిచేస్తుంది. పక్క వాటాలో ఆవిడ ప్రచారానికి నడుం కట్టేక ఒక నాడు నారాయణ చెవిని రహస్యం పడక మానదు. దాన్తో నారాయణ ఉగ్ర నరసింహావతారం ఎత్తక మానడు. అలాంటి ప్రమాదం రాకుండా ముందే కాస్త సూచించి నారాయణని మేల్కొల్పితే?

ఇంకేమున్నా వుందా? అలాంటి సూచన చేశామా అతడమాంతం ఆ పెళ్ళాన్ని నిలువునా చీరేస్తాడూ! చంపి చాపలో పెట్టేస్తాడూ?

పాపం! నారాయణ భార్య—పాపం ఏమిటి? పాడుపని చేస్తూ?—పాడుపని చేస్తుందని రూఢిగా అనుకోవచ్చా?

—అంతలోనే మళ్ళా అంతరాత్మ సందేహగ్రస్తంఅవడం, అప్పుడే నివృత్తి కలగడం, రామారావు నిట్టూర్పడం జరుగుతోంది. "ఛా! అసలీ ఆలోచన ఎందుకు మనకి?—" ఒకటి రెండుసార్లు మరిచిపోవడం మంచిదని వితర్కించుకొన్నాడు.

ఎంత మరిచిపోదామనుకున్నా, ఎన్ని విధాల నిద్రకోసం అవస్థ పడ్డా రామారావు కళ్ళల్లో కదిలేది కిటికీలో అలంకారం చేసుకుంటున్న సాజూకు నవనాగరిక నవలామణి! మరిచిపోడానికి మనసుని మరో ఆలోచనకి మరలించుదామని ఎంత తాపత్రయ పడుతున్నా రామారావు అంతరాత్మలో జోరీగలా రొద పెడుతూ, కమ్మరి పురుగులా హృదయ గోళాన్ని దొలిచివేస్తూ అదేమాట! 'ఆవిడ జగన్నాథం దగ్గిరికి వెళ్ళింది.' అన్న మాట.

కర్ణుడే కాదు. ఇంద్రుడు తానే మాయా రూపంలో వచ్చి తొడను తొలిస్తే ఎవ్వరేనా సహించగలరు. ఆ మాట రామారావు గుండెను తొలుచుతున్న వైఖరి మాత్రం సహించలేనిదీ, స్మరించరానిదీ. అలా తొలచబడి హృదయం తూట్లు తూట్లుపడి ముక్కైపోతోంది రామారావుకి. ఇంకా రామారావు గుండె బద్దలవుతూ ఆలోచనలే!

నారాయణకి ఎంత నగుబాటు. ఫలానా వాడి భార్య ఫలానావాడి దగ్గిరికి వెళ్ళింది, వెళుతుంది అని పదిమందీ చెప్పుకోడం ఎంత పరువు తక్కువ!

ఆవిడకి మాత్రం అదేం బుద్ధి?

నారాయణ అందగాడు కాడా? చదువుకున్నవాడు కాడా? జీతంరాళ్ళే కాకుండా ఇంకా పిత్రార్జితం భూమ్మీద నాలుగురాళ్ళు వస్తున్నవాడే! ఏం లోటు వుందని నారాయణని కాదని ఎందుకూ పనికిరాని వెధవతో ఆవిడ—

నమ్మిన భార్య, ప్రాణమిస్తున్న భార్య ఎలాంటి ద్రోహాన్ని తలపెట్టి భర్తకి ఎంతటి అవమానం కలిగిస్తోంది! అబ్బా! ఆడవాళ్ళెంత నిర్గుణులు! ఈ మాటతో నాలుగు కాలాల పాటు గౌరవంగా బతకాలని ఉవ్విళ్ళూరుతున్న నారాయణ ఏమైపోవాలి?

ఎన్ని వేదాంతాలు చెప్పినా ఇలాంటి సంఘటనకి లోకం హర్షిస్తుందా? దుష్కృత్తి పొయ్యిందా? ఆవిణ్ని అనడంతో సరిపెడుతుందా? ఇంతకీ ఆ మొగుడు సన్నాసి అసమర్థుడు! అని నారాయణకే ఓ డిగ్రీ ఇచ్చి పారేస్తుందే!

ఏ వంకా లేని నారాయణకే ఇంత అధోగతి! అవమానం! శోభన!—ఒక ఆడది కారణంగా?—దుర్భరం! ఆవిడ కారణంగా ఆప్త మిత్రుడు అలాంటి స్నేహానికి ఆహుతివ్వడం అన్యాయం. అసలా పాపపు ఆడవాళ్ళని— అకారణంగా భర్తలకి అన్యాయాలు తలపెట్టే తలవంపులు తెచ్చే ఆడవాళ్ళని— సంఘంలోంచి బహిష్కరించి పారెయ్యాలి!—

రామారావులో పురుష సహజమైన భావం పొడసూపి పొగలు గక్కుతూ బుసలు కొట్టసాగింది. నారాయణకి మాట చెప్పి అమాయకుడైన అతన్ని అకారణంగా అవినీతి పరురాలైన అర్ధాంగి బారినుండి తప్పించాలన్న భావం కలిగింది రామారావుకి.

"అయితే, నారాయణ ఆ మాట నమ్ముతాడా?" అన్న అనుమానం కూడా కలిగింది. వెంటనే అది పరాస్తం.

"నన్నేం చేస్తాడు నన్న సత్యాన్ని. 'జగన్నాథం దగ్గరికి వెళ్ళిందంటే మరేం మహా త్తరార్గం ఘంటుంది గనక? అందులో జగన్నాథం అసలే తుంటరి! బోలాయి! అందమైన అమ్మాయి అగుపిస్తే బుట్టలో వేసికోవడమే వాడి జీవితలక్ష్యం. పెద్దాళ్లు గడించి పెట్టారు. ఈ విధంగా తగలేస్తున్నాడు. వాని దారిన వాడు పోక ఇలా సంసార స్త్రీలని కూడా పాడుచేస్తాడా? అసలీ సంసార స్త్రీలకి వివేకం వుంటే జగన్నాథాన్ని ఎందుకు అనుకోవాలి. వీళ్ళకి బుద్ధి వుంటే, నిగ్రహం వుంటే అలా అమ్ముడు పోతారా? దాంపత్యాన్ని దగ్ధం చేస్తారా? అలా తెగించడమే విశాలభావమా? నాగరికతా?"


ఎందుకు వాటర్ ప్రూఫ్ మరియు సెల్ఫ్ వైండింగ్‌గా చేయబడింది?




రోలెక్సు అయిస్టర్ పెర్‌పెచ్యువల్
ప్రసిద్ధిగాంచిన అయిస్టర్ కేసులోనున్న పూర్తిగా తప్పు లేకుండా నడచే వాచీ. పెర్‌పెచ్యువల్ 'రోటరు' మరలతో తప్పకుండా అదే కీ యిచ్చుకుంటుంది. మరియు నిజంగా ఆధునిక గడియారములు చేయు కళలో ఒక అనుపమ సృష్టి.

రోలెక్సు వాచీని దానంతటదే కీ యిచ్చుకొనేదిగా చేయుటకు కారణము దానికి కీ యిచ్చే తొందర మీకు లేకుండా చేయడానికి కాదు. కాని దాని మెయిన్‌స్ప్రింగ్ మీద నిరంతరము సరియైన బిగువు ఉండేలాచేసి అది యింకా ఎక్కువ సున్నితముగ నడచేలా చేయడానికే. ఇది సాధించుటకు దాని యంత్రమును నీరు, దుమ్ము, మలినము మరియు ధూళివంటి హానికరమైన వస్తువులనుండి కాపాడుట అత్యవసరము. రోలెక్సు అయిస్టర్ పెర్‌పెచ్యువల్ హామీగల వాటర్‌ప్రూఫ్ వాచీ: అది తప్పకుండా దానంతటదే కీ యిచ్చుకుంటుంది. దాని యంత్రములు దిట్టముగ తయారగుటవలన మీరు విడవక ఎంత పనిచేసినా ఆటలాడినా పరవాలేకుండా రోజూ 24 గంటలూ చేతికి పెట్టుకోవచ్చును. ఎల్లప్పుడూ తప్పులేకుండా సరియైన టైము చూపుటకు దానిని మీరు పూర్తిగా నమ్మగలరు.

రోలెక్సు

దక్షిణ ఇండియాలో ఏకైక డిస్ట్రిబ్యూటరు:
మెస్సర్సు పి. ఆర్ అండ్ సన్సు లిమిటెడ్,
మౌంట్ రోడ్, మద్రాసు

R. 734

రామారావు ప్రాణం గిలగిలా కొట్టుకోసాగింది. అనేక విధాలుగా కొట్టుమిట్టాడేడు. కడకో నిర్ధారణకి వచ్చేడు.

"ఇవాళటి విజ్ఞానం ఏదైనా—నారాయణ లాంటి నా ప్రాణస్నేహితుని భార్య జగన్నాథంలాంటి దుష్టుని దగ్గిరికి వెళ్ళడం సహించరానిది; క్షంతవ్యం కానిది. ఇంక మరి ఇతను గురించి ఆలోచన అనవసరం. ఈ సంగతి నారాయణకి చెప్పి మేల్కొల్పడమే మంచిది.

పాపం! నారాయణ ఎంత అమాయకుడు? పొన్నిక అంటే పంచ ప్రాణాలూ అర్పిస్తాడే! పూజా విగ్రహంలా పూజిస్తాడే! ఎప్పుడూ విసుక్కోడు. ప్రతి క్షణమూ ఆమె ఆనందానికి దోహదం చేయడమే నారాయణ జీవితాశయం కదా! అలాంటి నారాయణకా ఇలాంటి భార్యామణి!—"

తలచేకొద్దీ రామారావు నోసటి నరాలు తెగిపోతున్నాయ్. కనురెప్పలు మూతలు పడటంలేదు. నిప్పుల్లోపడ్డ చిమ్మటలా అతని ప్రాణం చిటపట లాడుతోంది.

ఇంతలో తలుపుతీసిన శబ్దమై పక్కకు ఒత్తిగిల్లి తిరిగి చూశేడు రామారావు. నవ్వుతూ నిశ్చింతంగా, నిర్వికల్పంగా వస్తున్నాడు నారాయణ.

"ఓ! రావోయ్."

అంటూ లేచేడు రామారావు.

"ఏమిటి విశేషాలు?"

అంటూ రామారావు పక్కని పడక మంచం మీద మంచి హుషారుగా కూర్చున్నాడు నారాయణ. చాలా కాలానికి వచ్చాడు ప్రాణస్నేహితుడు, అతన్ని కలిసికోవడం కంటె ఆనందమేమిటి? అని ఉత్సాహంగా ఉన్న నారాయణని చూస్తుంటే నవ్వాలో ఏడవాలో తెలీలేదు రామారావుకి.

"ఇలాంటి అమాయిక నిష్కల్మష హృదయునికా అలాంటి వంచక స్త్రీ! దుష్ప్రవర్తనకి లోనైన భార్య!"

జాలీ బాధా కూడా రామారావుని కాపాడుతున్నాయ్.

"మా యింటికి రాలేదేం?" అన్నాడు మామూలుగా నారాయణ.

రామారావు మాట్లాడలేదు.

"బజార్లో బండివాడు చెప్పకపోతే నాకు తెలీకేపోను. కనీసం చెప్పకుండా వెళ్ళిపోదామనా? ఏం అపకారం చేశానయ్యా నిను?" నవ్వుతూ అన్నాడు నారాయణ.

కంఠంలో విషం పడింది. మింగితే క్రింది లోకాలు. పైకి వెళితే పైలోకాలూ భస్మమై పోతాయని భయాందోళనలతో తాను సతమతమై పోతుంటే—ఎవని గురించి ఇంతగా నలిగిపోతున్నాడో—అతడు నవ్వులాటగా మాటలాడుతున్నాడు. ఎలా స్వీకరించడం? ఏమిటి జవాబివ్వడం? అని రామారావు బాధ. అంత అయోమయావస్థలో ఆర్ద్రహృదయుడైన నారాయణ వైఖరి చూస్తుంటే ఆ విషయం ఎంత త్వరగా చెబితే అంత మంచిదన్న తీవ్రతా కలుగుతుం దొక వంక. తీరా చెబితే ఏం ప్రమాదం వస్తుందో దురూహ్యం అకస్మాత్తుగా నారాయణ భార్య జీవితం నాశనమై పోతుందేమో అన్న భావం కూడా కలిగింది రామారావుకి.

"పోనిద్దూ, లోకంలో ఎవరేవిటి సుశీలలు? అంతా చెప్పకపోతే సరి! నిక్కచ్చిమేల్మి బంగారపు కణికలే! ఊరుకుంటే సరి." అన్న ఊహా కూడా తోచి ప్రపంచంమీదే విరక్తి కలిగింది రామారావుకి.

"ఏమిటోయ్! ఈ దశా ఇలా పరధ్యానంగా వున్నావ్!" అన్నాడు కాస్సేపు రామారావు వాలకాన్ని చూసి నారాయణ.

"అబ్బే—"

తొట్రుపడి కూడా కప్పిపుచ్చుకో డానికి ప్రయత్నం చేశాడు రామారావు.

"మరేవిటీ అవతారం? అలా మొహం కళ్ళబడి వికారంగా పిచ్చివాడిలా పెళ్ళాం లేచిపోయిన వాడిలా—"

అని నారాయణ దండకం చదువుతుంటే వినలేకపోయేడు రామారావు. 'నారాయణా!' అంటూ తకీల్న నారాయణ వాక్ప్రవాహానికి అనకట్టు వేశాడు. మిత్రుడు 'పెళ్ళాం లేచిపోయినవాడిలా?' అని అంటూంటే రామారావుకి దాగివున్న దావాగ్నుల్లాంటి ఆలోచన పొరల్ని పెల్లగించినట్లయి ఎర్రి మొహం వేశాడు. మనసులోమాత్రం సముద్రమథనమే అవుతోంది.

"అమాయకుడు! తన పెళ్ళాం ఏమిటో ఎరగడు!" అనుకున్నాడు రామారావు. అంతటితో అతని ఆలోచన ఆగలేదు. 'ఇలాగే నారాయణ నలుగురిలో నోరుజారతాడు. గమ్మున ఎవడో "ఏమిటోయ్ మహా చెబుతావ్. నీ పెళ్ళాం ఏవిటేవిటి?" అని ఎదురు ప్రశ్నిస్తే నారాయణ ఏం కావాలి? అలాంటి ప్రమాదం—ప్రాణసంకటం—ప్రాణమిత్రునికి తటస్థపడకుండా వుండాలంటే తాను ముందు జాగ్రత్త తీసుకోవాలి. నారాయణకి అతని భార్య అక్రమప్రవర్తన తెలియాలి. ఆప్త మిత్రుడు గనక చేదు నిజకషాయం అను భావంతో భావి భద్రతకి తనే ఔషధమివ్వాలి. తన మాటనట్లు నారాయణకి తగిన నమ్మకమే. కాక ఇదేం తన కల్పన గనుకనా?

ఆవిడ మాటకి అర్థం అదే! బహుశా ఆ విషయం, అంటే ఆవిడను తప్పుదారి నుంచి తప్పించాలన్న సదభిప్రాయంతోనే ఆ పక్కవాటాలో ఆవిడ తన్ను ఎప్పుడో పసిగట్టి వుండి అని వుంటుంది. మిత్రుణ్ణి గనక నారాయణకి చెప్పి మేలుచేయగలననే అయి వుండొచ్చు. కనుక ఇప్పుడే చెప్పడం మంచిది." అన్న తొందర కలిగింది రామారావుకి. చెప్ప డానికి గాను ఉపక్రమించబోయి నారాయణ వంక చూశాడు. నవ్వుతూ నిర్వికారంగా వున్న నారాయణని చూసేసరికి మళ్ళీ అతన్ని అనవసరంగా విషానిలమైన విషాదసింధువులో ఈడ్చి బాధపెట్టాలే అన్న భావం కలిగి విప్పిన పెదవి విప్పినట్టే మూసేశాడు రామారావు.

"ఆవులింతలు వస్తున్నాయ్. ప్రయాణపు బడలిక. ఒకటే పాపం! నువ్వు వచ్చావంటే ఏదో మాటాడేయ్యాలని, ఏమో మా చెయ్యాలని వచ్చేను; కాని పడుకో. రేపొద్దుటే మాత్రం మా ఇంటికిరా. మా ఇంటి దగ్గరే మరి నీకు కాఫీ" అంటూ లేచేడు నారాయణ.

"వెళుదువుగాని ఆగు" అన్నాడు రామారావు.

"మొహమాటం పడకు. నీ నాలుకనే సాక్ష్యం. నిద్రవస్తోంది నీకు. నే నేమీ అనుకోను లే. మరి పోతాను."

అంటూ నారాయణ అడుగు కదిపాడు.

"మీ ఆవిడ—"

నాలుక తుదిదాకా వచ్చింది కాని అగిలి మింగేశాడా మాటని రామారావు.

"ప్రొద్దుటే తప్పక రావాలి."

అనడం, నారాయణ అప్పుడే వీధి గుమ్మం దాటడం జరిగాయి. అలా కట్రాడులా కళ్లప్పగించి నిలిగాడు రామారావు.

ఒక వంక నారాయణరావు అమాయికత్వం, అజ్ఞాతంగా అతను పడుతున్న అఘాతం—మరొక వంక అతని భార్య అక్రమ ప్రవర్తన. అందువల్ల అయ్యే ప్రమాదం—రెండూ పైపులా మనసుని పట్టి పీకుతూ రామారావుని రాపాడి రాపాడి ఆ రాత్రల్లా నిద్ర లేకుండా జాగరం చేయించాయి.

నారాయణకి చెప్పడమా, చెప్పక పోవడమా అన్నది పెద్ద సమస్యగా తర్కవితర్కాలు చేయసాగేడు రామారావు. "చెబితే చల్లని సంసారం చలచలకాగే నాముకే! చెప్పకపోతే అక్రమప్రవర్తనకి అభిషేకం చెయ్యడమే! మరొక మిత్రుడూ మరొక మిత్రుడూ అయితే గొడవే లేకపోను. ఇది గాఢమిత్రుల మధ్య వచ్చిన గడ్డుసమస్య, తానే అతనుగా, అతడే తానుగా వుంటున్న మైత్రి తనది. అలాంటి

అనుబంధం వుండి అనమానకరమైన, అవినీతి పనకైన ఘోరం జరుగుతూ ఒకరికి తెలిసి ఒకరికి చెప్పకపోవడం మిత్రద్రోహం. చెప్పక పోతే భర్తృద్రోహి అయిన సావిత్రికంటే భరించరాని మిత్రద్రోహి! కనుక చెప్పి ఇక నుంచైనా భార్యను జాగ్రత్త పెట్టించడం శ్రేయస్కరం. అదంత సులభమైనదా? ఆ మాట చెవిని పడగానే అమాంతం నారాయణ విడిచిపెట్టిన నారాచంలా దూసుకుపోతాడు. సావిత్రికి మళ్ళీ స్థానం వుండదా ఇంట్లో!—పాపం! భర్త మిత్రుడైన వ్యక్తిన్ల ఆమెకి అలాంటి అవస్థా? కాక ఆమె ప్రవర్తన ఏ మంత ప్రశంసనీయమని?—"

ఎటూ తెగక ఏ నిర్ణయానికి రాలేక నిద్ర మంచం మీదనుంచి లేచి మీదా మీదా ఆలోచన అయింది రామారావుకి. మిత్రునికి ఏదో మహా ఘోరం జరిగిపోతోందని ఊరట లేని ఆరాటం! అలా గుంజాటన పడుతూ ఆతిథ్యం మాట మరిచేపోయేడు రామారావు.

కాని నారాయణ వచ్చేశాడు.

"ఇప్పుడే లేచావా. మరిచిపోయేవా మా ఆతిథ్యం?" అంటూ.

"అబ్బే!"

ఊహాపథంగా అని పైకి రమ్మన్నాడు, అరుగు కింద నిలబడ్డ నారాయణని. "ఇంక పైకెందుకు రా పోదాం. అక్కడ సావిత్రి మనకోసం ఎదురుచూస్తూ వుంటుంది." అంటూనే నారాయణ అరుగుమీదికి వచ్చేడు.

సావిత్రి!

స్ఫుటంగా మహాస వికాసంతో నిష్కపట హృదయాన్ని ప్రతిఫలింపజేసే సావిత్రి మూర్తి కట్టే అమాయకత్వాన్ని ముద్ర వేసింది రామారావు హృదయంలో—

"అమాయకురాలు! భర్తంటే ఎంతో ప్రాణం. భగవంతుడులానే భావిస్తుంది. అలాంటి సావిత్రినా రాత్రిల్లా అవినీతిపరురాల్లా ఆలోచించింది! ఛా!"

ఒక్కసారి రామారావుకే సిగ్గేసింది. ఎలాంటి యోచన చేశానా అని ఎంతో బాధపడ్డాడు "పాపం! సావిత్రి ఏపాపం ఎరగనిది. తనకి తెలిసినంతవరకూ ఆమెకు భర్తే ఆరాధ్యమూర్తి. ఎన్నిసార్లు దగ్గరగా సావిత్రిని ఎరుగడు తాను? ఆమె అమాయకత్వం, ఆకల్మష హృదయం తనకి అవగాహనే! అయినాకూడా అలా ఆలోచించేనా? అయితే, ఆ మాటకి అర్థం? 'జగన్నాథం దగ్గరికి వెళ్ళింది' అన్న మాటకి అర్థం? మునిమాపువేళ భర్త ఇంట్లో లేని సమయాన తనూ ఇంట్లో లేకుండా ఎక్కడికో వెళ్ళినట్లు ఖచ్చితంగా తనకు తెలుసు! అలాంటి సమయంలో ఆవిడ దేనికో జగన్నాథం దగ్గరికి వెళ్ళిందంటే ఎందుకు వెళ్ళిందన్న మాట? జగన్నాథం పట్టి పిట్టల వేట కాడే! ఎలాంటి స్త్రీ అయినా సులభంగా ఆ జ్వాలలో శలభం అయిపోతాదే?"

ఇంకా తబ్బిబ్బు అవుతున్నాడు తలపోతలతో రామారావు.

"ఏవిట్రోయ్ ఆలస్యం? ఏదో మనోవ్యాధి పట్టుకున్న వాడిలా తోస్తావేం? ఏదైనా ఇబ్బంది వస్తే చెప్పకూడదూ? మనలో మనకేవిటి? ఎప్పుడన్నా మనిద్దరి మధ్య రహస్యం వుందా కనుకనా? మాట్లాడవేం రాముం?"

మందలింపుగా అడిగాడు నారాయణ.

రామారావు అటూ ఇటూ చూశాడు. అరుగుమీద మరెవ్వరూ లేరు. ఆలోచనగా తల పైకెత్తాడు. "ఏమిట్రోయ్ తెగ ఆలోచన" అంటూ పక్కనే కూచున్న నారాయణ అతని తల కిందకి వంచేడు నవ్వుతూ. ఆ నవ్వే సంహారమే రామారావును బాగా రాపాడుతున్నది. అలాంటి నిర్వికార నిత్య సంతోష మనస్వికా ఇలాంటి దుస్థితి? అని రామారావు తపన! తలపోత! తబ్బిబ్బు!

తపించినంత సేపు పట్టలేదు. తలపోసినంత విషయ విస్మృతి లేనేలేదు. తబ్బిబ్బుపడ్డంత తలకిందులూ అవ్వలేదు. అనాయాసంగా అలనాడు రామభద్రుడికి భద్రుడిలా అతి రహస్యమైన జనవాక్యం కాస్తా చెప్పేశాడు రామారావు ఆప్తమిత్రుడు నారాయణకి.

అంతే. అక్కడే సగం ప్రాణం ఎగిరిపోయింది నారాయణకి. "ఏమిటీ?" అంటూ కన్నుల రేచేడు. బరమీద పాములా జర్రున కాలు కదిపేడు.

"నారాయణా! నారాయణా!"

అని రామారావు అరుస్తూనే ఉన్నాడు.

ఇంకెక్కడి నారాయణ? అప్పుడే అవతలి వీధిలో వున్న ఇల్లు చేరుకుంటాడు.

రామారావు అరుగుమీదే రాపడి నిలబడి పోయేడు. 'ఎంత తెలివితక్కువ పని చేశాను?' అని వేళ్ళు విదలించుకున్నాడు. 'అరె! మాట కిందకుండా పోయాడే! ఏం అఘాయిత్యం తలపెడతాడో! ఎలాంటి దారుణ సంఘటనను ఒడిగడతాడో! అరెరె! ఇంత తెలివితక్కువగా చెప్పేశానేవిటి? ఛీ!—'

తన్ను తానే అసహ్యించుకుంటూ చేతులు కాలింతర్వాత ఆకులు పట్టుకున్నట్టు 'అరెరె!' అనుకుంటూ కాలుగాలిన పిల్లిలా అరుగంతా కలయ తిరుగుతూ అల్లకల్లోలమైపోయిన అంతరాత్మను భరించలేక బావురుమన్నాడు రామారావు.

"ఏమంటేం? నారాయణ ఏం దాగి కనిపించి అప్పుడేం చేశాడో! అసే, చూస్తుండగా అరగంటా గడిచిపోయిందే! ఇప్పటిదాకా ఏం జరిగిందో—వెళ్ళి ఏమిటి చేసేది? వెళ్ళి విషం ఎక్కించిన తర్వాత విడిపించేంతలో దిగిపోతుందా? ఛ చ—నా గురించి చిలకా గోరింకల్లాంటి ఆ దంపతులు—"

క్షణం ఆలోచన సాగలేదు రామారావుకి.

"ఊం? ఆ దంపతులా? ఏమవుతారు? ఏవిధంగా నారాయణ వ్యవహరిస్తాడో?"

"ఏవిధంగా వ్యవహరిస్తాడని ఒకవేళ భార్య వ్యభిచారిణి అని తెలిశాక అందరు భర్తలూ ఎలా వ్యవహరిస్తారో అలాగే నారాయణ వ్యవహరిస్తాడు. ఎదటివాళ్ళ విషయంలో చెప్పే నిగ్రహానుగ్రహాలూ విశాల భావాలు స్వవిషయంలో ఎవ్వరికీ ఉండవ్. అలాగే నారాయణకున్నూ—"

"అమాంతం ఇంటికి వెళ్ళేడా? కేకలేస్తూనే సావిత్రిని పిలుస్తాడు. పిలుస్తాడా? గదంతా దద్దరిల్లేలా. ఇల్లే ఎగిరిపోయేలా అరుస్తాడు. ఆ అరుపుకి—అకాలంలోని ఉరుముకి—ఉగ్రధ్వనికి ఒరిగిపోయి వంటగదిలోంచి వస్తుంది సావిత్రి! సావిత్రి! ఎప్పుడూ చిరునవ్వుతో హాయిగా ఆనందంగా వుంటూ, ప్రతి క్షణం భర్త సుఖంకోసమే బాధపడుతూ ఆ బాధ పైకి బహిర్గతం కాకుండా కప్పిపుచ్చుకునే సావిత్రి! కాదు. ఒకని యాజమాన్యంలో వుండి అన్ని పరువు ప్రతిష్ఠలకే, గౌరవమర్యాదలకే భిన్నంగా అవినీతి మార్గానపడి పైకి అనురాగాన్ని ప్రకటిస్తూ ఏమీ నేరనట్లు నంగనాచిలా చిరునవ్వులు చిందే సావిత్రి! అబ్బా! నిర్దయులే కాదు. ఆడవాళ్ళెంత అక్షీనయ చతురలు!—"

రామారావు దిగ్భ్రమ చెందాడు.

"అలా సావిత్రి రాగానే అమాంతం మీదపడి మింగేసినంత పని చేస్తాడు. కసికొద్దీ ఆ

(మిగతా 62 వ పేజీ)


**రత్నపురుషవేహం**

బంగారు చేర్చబడినది మేహము, వికారత, అత్యుష్ణము, శుక్లనష్టము పాలు మారిన క్షీణ తీపులు, ఇతర నరములకు సంబంధించిన వ్యాధులు, మూత్రవ్యాధులు మొదలగు వానిని హరించి బలమును, కాంతిని ఇచ్చును. రెండు డబ్బాలు చాలును.

20 తు డబ్బా రు 3-12-0 వి పి 1/-

ఇండియన్ మెడిసన్ హౌస్,

లక్ష్మీటాకీసు రోడ్డు-విజయవాడ-2